క్లుప్తంగా

సైబర్ నేరాలపై అవగాహన

గుండాల : మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జీ.సైదులు మాట్లాడుతూ గ్రామాల్లో యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి తమ జీవితాలను ఆగం చేసుకుంటున్నారన్నారు. సైబర్ నేరగాళ్లు పంపిచే లింకులపై నొక్కొద్దని, వ్యక్తిగత సమాచారాలను ఇతరులకు పంపొద్దని సూచించారు. గ్రామాల్లో అపరచిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. ఆయన వెంట పోలీసులు మధుకర్, వసంతరావు పాల్గొన్నారు.

జీఓ 29ని రద్దుచేయాలి

మోత్కూరు : జీఓ 29ని రద్దు చేసి గ్రూపు–1 మెయిన్స్ పరీక్ష వాయిదా వేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, నాయకులు లింగంపల్లి రఘువర్ధన్, దొంతోజు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

దుండగులను శిక్షించాలి

సంస్థాన్ నారాయణపురం: సికింద్రబాద్‌లో ముత్యాలమ్మ తల్లి విగ్రహం ధ్వంసం చేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఐతరాజు స్వామి, పట్నం భాలకృష్ణ, రాచమల్ల ముత్యాలు, సుర్వి రవి పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కల తొలగింపు

రాజాపేట : మండలంలోని పుట్టగూడెం ప్రాథమిక పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలు పెరిగి దోమలు, విషసర్పాల బెడద ఎక్కువై విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఆనయకులు రాంజీ నాయక్ ఆదివారం పాఠశాల ప్రాంగణంలో ట్రాక్టర్ సాయంతో చదును చేయించారు. పాఠశాలలోని మరగుదొడ్డి బాగుచేయించారు.

సంచార జాతుల సంక్షేమానికి కృషిచేయాలి

భూదాన్‌పోచంపల్లి : సంచారజాతుల సంక్షేమానికి కృషి చేయాలని తెలంగాణ మందుల కుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెన్నబత్తిని బుద్ధ యాదగిరి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీలోని రేవనపల్లి పూసల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన శేని భాస్కర్‌తో పాటు కమిటీ సభ్యులను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో సల్మాన్, కిష్టయ్య, శ్రీరాములు, పన్నీరు రాజు, వీరస్వామి పాల్గొన్నారు.

స్థల పరిశీలన

అడ్డగూడూరు : మండల పరిధిలోని డి.రేపాక గ్రామ శివారులో పరిశ్రమల స్థాపనకు ఆదివారం ఎమ్మెల్యే మందుల సామేల్ స్థల పరిశీలన చేశారు. ఆయనవెంట మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్, ఇటికాల చిరంజీవి, పాశం సత్యనారాయణ, మాజీ సర్పంచ్ జోజి, గూడెపు పాండు, బలెంల విద్యాసాగర్, సురేష్ బాలెంల సైదులు, సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

సీపీఎం మండల కార్యదర్శిగా వేముల భిక్షం

ఆత్మకూరు(ఎం):మండల కేంద్రంలో సీపీఎం మండల ఎనిమిదవ మహాసభలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శిగా కూరెల్ల గ్రామానికి చెందిన వేముల భిక్షంను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు రచ్చ గోవర్ధన్, రాచమల్ల సత్తయ్య, గుణబోయిన సత్తయ్య, నాయిని కృష్ణారెడ్డి, తుమ్మలగూడెం యాదయ్య, తుమ్మల సత్యానారాయణరెడ్డి, అరుణ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

మోత్కూరు : మండలకేంద్రంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మండల కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఈ నెల 25, 26 తేదీల్లో నిర్వహించనున్న వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర మహా సభలకు సంబంధించిన పోస్టర్‌ను ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వనం ఉపేందర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సంఘం భువనగిరి డివిజన్ ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి, మండల అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగేశ్వర్, చేతరాశి నరేష్, కాశగాని నరేష్, వేముల వెంకన్న, దయ్యాల చంద్రయ్య, రాపోలు సత్తయ్య, బోడ యాకయ్య, యాదగిరి, చందు పాల్గొన్నారు.

ఘనంగా కాటమయ్య బోనాలు

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో కాటమయ్య బోనాల పండుగను ఆదివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి కాటమయ్య ఆలయంలో నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. వేడుకల్లో మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్, తెలంగాణ ఉద్యమకారుడు చెరుకు సుధాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పబ్బు రాజు, గౌడ కులస్తులు, పాల్గొన్నారు.



బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం



యాదగిరిగుట్ట : రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



భూదాన్‌పోచంపల్లి : రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

భువనగిరి : రైతు భరోసా నిధులు విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని బీఆర్ఎస్ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. అంతకు ముందు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ కోల్పుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి , ఎడ్ల సత్తిరెడ్డి, పార్టీ పట్టణ, మండల కమిటి అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, రాజు, పుట్ట వీరేష్,సిద్దుల పద్మ, రత్నపురం పద్మ, జంగయ్య, ప్రభాకర్,బాలమల్లేష్, భాస్కర్ నాయక్,పాండు, ఎక్బాల్ చౌదరి,నువ్వుల సుధాకర్, సుభాష్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి విమర్శించారు. రైతు భరోసాను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం పట్టణ కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు, కౌన్సిలర్ బూడిద సురేందర్, మహేందర్, ర్యాకల రాజు, ముక్కెర్ల శ్రీశైలం, నర్సింహారెడ్డి, కుమార్, ఎండీ అజ్జు, అంకం నర్సింహ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తప్పదని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి అన్నారు. రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, నాయకులు చిన్నం బాలరాజు, తాడూరి పరమేష్, గుండెబోయిన వెంకటేష్, ఊడుగు మల్లేశం, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, తొర్పునూరి నర్సింహ, గంగదేవి రమేష్, రమనగోని రఘు, బండి నర్సింహ, బాతరాజు యాదయ్య, లింగస్వామి, రాజు పాల్గొన్నారు.

రైతుబంధు నిధులు విడుదల చేయాలి

ఆలేరురూరల్ : రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు పుట్ట మల్లేశం, గంగుల శ్రీనివాస్ అన్నారు. రైతు బంధు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, పత్తి వెంకటేష్, బానుచందర్, కందుల శంకర్, జూకంటి ఉప్పలయ్య, ఎసీరెడ్డి మహేందర్‌రెడ్డి, దయ్యాల సంపత్,



ఆలేరులో..

రామ్‌నర్సయ్య, కంతి మహేందర్, కిష్టయ్య, ఎండీ.ఫయాజ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

వలిగొండ : రైతుబంధు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి, మొగుళ్ళ శ్రీనివాస్, డేగల పాండు, అయిటిపాముల సత్యనారాయణ, మర్రి వెంకటేష్, ఎండీ అఫ్రోజ్, క్లాం మారయ్య, వెంకన్న, కేశిరెడ్డి జనార్దన్ రెడ్డి,పబ్బు స్వామి, రాజు, జక్కిడి శ్రీనివాస్ రెడ్డి, బంతిని నగేష్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొలగాని వెంకటేష్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, మన్నె శ్రీధర్, పూడూరి నవీన్ గౌడ్, వేముల సురేందర్ రెడ్డి, పెద్దిరెడ్డి మల్లారెడ్డి, కట్టా శ్రీకాంత్‌గౌడ్,ముదిగొండ శ్రీనివాస్, ప్యారారం రాములు, బండి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ఆత్మకూరు(ఎం): రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ రైతు భరోసా ఇవ్వకుండా రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చం



చౌటుప్పల్‌లో..



సంస్థాన్ నారాయణపురంలో..

దర్ గౌడ్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, యాస ఇంద్రారెడ్డి, నాయకులు నాతి రాజు, యాస కవిత, సుంచు నాగరాజు, కాలె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, చిట్టిపోలు శ్రీనివాస్, రావుల శేఖర్ రెడ్డి, బత్తుల శ్రీశైలంగౌడ్, ముత్యాల మహిపాల్‌రెడ్డి, పగిళ్ల సుధాకర్‌రెడ్డి, మాధవరెడ్డి, కౌన్సిలర్లు మల్లారెడ్డి, దేవరాయ కుమార్, అంజమ్మ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

మోత్కూరు : వానాకాలం రైతు భరోసా ఇవ్వక పోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం మున్సిపల్ కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, జంగ శ్రీను, పట్టణ కార్యదర్శి గజ్జి మల్లేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, కొండా సోంమల్లు, రాం



మోత్కూరులో..

పాక నాగయ్య, బయ్యని పిచ్చయ్య, మర్రి అనిల్‌కుమార్, రాజిరెడ్డి, మంచె గోవర్ధన్, కోక భిక్షం, విద్యాసాగర్, బోడ శ్రీను, రాజేష్, వెంకన్న, ఇంద్రశేఖర్, సత్తిరెడ్డి, శోభన్‌బాబు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

రాజాపేట : ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ అన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గోపాల్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వీరేషం, నరేందర్, సురేష్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్రి నర్సింహ, జక్కడి ధన్వంత్‌రెడ్డి, శివరాత్రి విద్యాసాగర్, సుర్వి యాదయ్య, తెలంగాణ భిక్షం, భిక్షపతి, పాపయ్య, యాదిరెడ్డి, పాండురంగ, గాలయ్య, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

అడ్డగూడూరు : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. వానాకాలం సీజన్ రైతు భరోసా ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ మహేంద్రనాథ్, పట్టణ అధ్యక్షుడు నాగులపల్లి దేవగిరి, సత్యం గౌడ్, పోగుల నర్సిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, వెంకన్న, కడారి సైదులు, వెంకట్‌రెడ్డి, రణధీర్ రెడ్డి పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : రాస్తారోకో నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



వలిగొండ : ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



రాజాపేటలో..



బొమ్మలరామారంలో..

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



భువనగిరిరూరల్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి చదువుకున్న 1998–99బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు దుగ్యాల పుండరికం, పిసాటి యాదిరెడ్డి, అనంతుల బుచ్చిరెడ్డి, సదానందం, ప్రవీణ్ కుమార్, పూర్వ విద్యార్థులు గుర్రం నాగరాజు, నల్లమాస కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని టేకులసోమారం గ్రామ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన 1998–99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యా బోధన చేసిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్తార్, రా ములు, యాదయ్య, ఎండి జహంగీర్, కృష్ణ, ప్రవీణ్‌కుమార్, పూర్వ విద్యార్థులు రాగీరు బాలరాజు, బోడ్డుపల్లి నర్సింహ, ఎస్ శ్రీనివాస్, రేపాక మహేందర్, పద్మ, సునిత, రాణి అనిత, శోభ తదితరులు పాల్గొన్నారు.



వలిగొండ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

భూదాన్‌పోచంపల్లి : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండలంలోని అంతమ్మగూడెంలో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. గ్రామస్థాయిలో బీజేపీకి ఆదరణ పెరిగిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సుర్కంటి రంగారెడ్డి, నాయకులు దామోదర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, లింగయ్య, వస్పరి రవీందర్, జంగారెడ్డి, రావుల వినోద్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి

బొమ్మలరామారం : బీజేపీని బలోపేతం చేయాలని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర అన్నారు. మండలంలోని సోలీపేట్, మునీరాబాద్, కంచల్ తండా గ్రామాల్లో



భూదాన్‌పోచంపల్లి : సభ్యత్వ నమోదులో పాల్గొన్న కాసం వెంకటేశ్వర్లు

ఆదివారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి సభ్యత్వ ం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కేంద్ర పథకాలను వివరించి సభ్యత్వం అందజేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చిమ్ముల రవీందర్ రెడ్డి, వేముల నరేష్, బైరగోని మహేష్‌గౌడ్,గుండ్ల గోపాల్ గౌడ్, వినోద్ జాదవ్, గూలారి బాల్ రాజ్, జూపల్లి సాయి కుమార్, ప్రవీణ్ రెడ్డి, రాజేష్ గౌడ్, నర్సింహ గౌడ్, జహంగీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఆలేరురూరల్ : రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఆలేరు మార్కెట్ యార్డు, కొలనుపాక, మందనపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో దొడ్డు, సన్నరకం వడ్లు వేర్వేరుగా ఏర్పాటు చేస్తామన్నారు. గ్రేడ్ ఏ సన్నరకం క్వింటాల్‌కు రూ.2320, గ్రేడ్ బీ దొడ్డు రకం రూ.2300 మద్దతు ధర ప్రభుత్వం అందజేస్తుందన్నారు. అదనంగా సన్నవడ్లకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ చెల్లిస్తుందన్నారు. రైతులు ధాన్యం విక్రయించిన రెండు, మూడు రోజుల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రజా పంపిణీ ద్వారా తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి సన్న వడ్లు పండించిన ప్రతి రైతుకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య, పీఏసీఎస్ చైర్మన్ మొగులుగాని మల్లేశం, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరక్టర్లు కూళ్ల నర్సింహులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట రూరల్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట రూరల్: రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని గౌరాయపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి, సీసీలు స్వామి, సాగర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఉష, సరిత, వాణి, శోభ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రానికి చెందిన మోయినోద్దిన్–ఫాతిమా దంపతుల చిన్న కుమారుడు యాసిన్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ మేరకు మోత్కూరు వాట్సాప్ గ్రూపు ద్వారా సేకరించిన రూ.30 వేల ఆర్థికసాయాన్ని ఆదివారం వాట్సాప్ గ్రూపు సభ్యులు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల రామ్‌ప్రసాద్, సోమకృష్ణ, దబ్బెటి సోంబాబు, గంధం శ్రీనివాసరావు, కారుపోతుల వెంకన్న, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కోమటి మత్స్యగిరి, ఎండీ.జాని, మర్రి అనిల్‌కుమార్, కోమటి జనార్దన్, బద్దం నాగార్జున్‌రెడ్డి, అవిశెట్టి స్వామి, చిర్రబోయిన కొమురయ్య, బొడిగె రమేష్ పాల్గొన్నారు.

దత్తప్పగూడెంలో..

మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన మామిడి విజయ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. బీసీ యువజన సంఘం నాయకులు ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.37 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుటుంబ సభ్యులు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఐదో తరగతి చదివిన 1998–95బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం గ్రామానికి చెందిన వారి స్నేహితురాలు కవిత, మంగకు ఒక్కొక్కరికి రూ.11వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పి. నర్సింహ, గొలనుకొండ వెంకటేష్, పరమేశ్వరీ పాల్గొన్నారు.

సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు వ్యతిరేకంగా నిరసనలు

రామన్నపేట : రామన్నపేట శివారులో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఆదివారం కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన లారీ, ట్రాక్టర్, ఆటో డ్రైవర్ల ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీని నిర్వహించారు. సుభాష్ సెంటర్‌లో పర్యావరణ పరిరక్షణ వేదిక సభ్యులతో కలిసి సిమెంట్ కంపెనీ వస్తే తమ బతుకులు బుగ్గిపాలు అవుతాయని పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. నీర్నెముల గ్రామంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. సీపీఐ , ఏఐటీయూసీ నాయకులు కంపెనీ గేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. పట్టణానికి చెందిన పలువురు యువకులు మేయిల్ ద్వారా తమ అభ్యంతరాలను కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు పంపించి నిరసన తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో పర్యావరణ పరిరక్షణవేదిక కన్వీనర్ జెల్లెల పెంటయ్య, కోకన్వీనర్ ఎండీ రెహాన్, ఏఐటీయూసీ జిల్లాకార్యదర్శి ఎండీ ఇమ్రాన్, నాయకులు ఊట్కూరి నర్సింహ, సాల్వేరు అశోక్, బషీర్‌బేగ్, నాగటి ఉపేందర్, గుర జాల అంజిరెడ్డి, మిర్యాల మల్లేశం, పెద్దబోయిన మణి, ఎండీ ఆమేర్, బత్తుల సత్తయ్య, బుర్ర శ్రీశైలం, తిరుపాల ఐలయ్య, రేపాక రమేష్, గణేష్, శం



సుభాష్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న లారీ డ్రైవర్లు, పర్యావరణ పరిరక్షణ వేదిక సభ్యులు

కర్, వీరమల్ల నరసింహ, గోపగోని సహదేవ్, ఎర్ర రమేష్, బోయిని ఆనంద్, ముత్యాల రవి, సోముల ప్రవీన్, మల్లికార్జున్, శివకుమార్, బడుగు రఘు, కల్లూరి నరేష్, ఎండీ అంజద్, బాసాని రాజు, జాల అమరేందర్‌రెడ్డి శివరాత్రి సమ్మయ్య పాల్గొన్నారు.

సిమెంట్ పరిశ్రమకు అనుమతి ఇవ్వొద్దు

భువనగిరిటౌన్ : రామన్నపేట మండలం కొమ్మాయిగూడెంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వొద్దని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మాదిగ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సిమెంట్ పరిశ్రమతో ప్రజలు రోగాల భారీన పడే అవకాశాలు ఉన్నాయన్నారు.

దేవాదుల కాల్వ పనులు పూర్తి చేయాలి

గుండాల : మండలంలో అసంపూర్తిగా మిగిలిపోయిన దేవాదుల కాల్వ నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేసి గోదావరి జలాలతో చెరువులు, కుంటలు నింపాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పల కొమురయ్య అన్నారు. ఆదివారం మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఉప్పల మచ్చగిరి, మల్లయ్య, శ్రీశైలం, సోమసాయిలు, భిక్షం పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో హైదరాబాద్‌లోని రామకృష్ణ మఠం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అదే విధంగా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, కెరీర్, గైడన్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కో–ఆర్డినేటర్ వేణు, వైద్యులు జయమ్మ, నిత్యానంద్, మఠం సభ్యులు శ్రీనివాస్, సత్యనారాయణ, వలంటీర్లు విఘ్నేష్, వెంకటేశం ప్రతాప్, బాలు, సాయికృష్ణ, శివప్రసాద్, నిఖిల్, అభిరామ్, అసద్ పాల్గొన్నారు.

సీపీఎం పోరాటంతోనే నిధులు మంజూరు

మోటకొండూర్: సీపీఎం పోరాటంతోనే బునాదిగాని కాల్వకు నిధులు మంజూరయ్యాయని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల మహాసభలో పాల్గొని మాట్లాడారు. నూతన మండలంగా మోటకొండూర్ మండలంగా ఏర్పాటై 8 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ప్రభుత్వ భవనాలకు శంకుస్థాపనకు నోచుకోలేదని పార్టీ పక్షాన పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, బొలగాని జయరాములు, సిరపంగి స్వామి, ముత్యాలు, గోపాల్ తదితరులు ఉన్నారు.

దొడ్డురకం ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలి

రామన్నపేట : దొడ్డురకం ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మునిపంపులలో జరిగిన సీపీఎం గ్రామశాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. గ్రామశాఖ కార్యదర్శి తొల్పునూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన మహాసభలో బొడ్డుపల్లి వెంకటేశం, జంపాల అందాలు, గంటిపాక ముత్యాలు,, తాళ్లపల్లి జితేందర్, తొలుపునూరి చంద్రశేఖర్, జోగుల శ్రీనివాస్, గంటిపాక శివ, బూడిద భిక్షం, జంపాల ఉమాపతి, నర్సింహ, నాగార్జున, జోగుల ధనమ్మ పాల్గొన్నారు.

పాఠశాలలో వసతుల కల్పనకు కృషి

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరం ఉన్నత పాఠశాలలో వసతుల కల్పనకు కృషి చేస్తానని కాంగ్రెస్ నాయకుడు పూస బాలకిషన్ తెలిపారు. ఆదివారం తన సొంత డబ్బులతో పాఠశాలలో పెరిగిన పిచ్చి మొక్కలను, కంపచెట్లను తొలగింపజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దగోని వెంకటేశం, గర్దాసు సురేష్, బందారపు వెంకటేష్, రాచకొండ అంజయ్య, శ్రీశైలం, కొడారి వెంకటేష్, మేకల నరేష్, క్రిష్ణ, పంగ స్వామి, ఉల్లె నరేష్, రుద్రాల విక్కి, పబ్బు మచ్చేందర్, జ్ఞానేశ్వర్, మధు, మల్లేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటానికి పాలాభిషేకం

అడ్డగూడూరు : మండలంలోని పలు గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు చేయించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాశం యాదమ్మ సత్యనారాయణ , గ్రామ శాఖ అధ్యక్షుడు చిత్తలూరి సోమయ్య, వేముల భిక్షం, లచ్చయ్య పాల్గొన్నారు.

అనాజీపురం చెరువును గోదావరి జలాలతో నింపాలి

భువనగిరి రూరల్ : మండలంలోని అనాజీపురం చెరువును గోదావరి జలాలతో నింపాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండముడుగు నర్సింహ డిమాండ్ చేశారు. ఆదివారం అనాజీపురం గ్రామంలో జరిగిన 11వ గ్రామ శాఖ మహాసభ సీనియర్ నాయకుడు ఏదునూరి మల్లేశం, పచ్చిమట్ల బాలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మాజీ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, గ్రామ శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్, గునుగుంట్ల శ్రీనివాస్, కొండాపురం యాదగిరి పాల్గొన్నారు.

సభలను జయప్రదం చేయాలి

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఈ నెల 22న నిర్వహించనున్న సీపీఎం పట్టణ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి కోడె బాల్‌నర్సింహ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో బుగ్గ లక్ష్మయ్య, యాదగిరి, అనిల్‌రెడ్డి, సత్యనారాయణ, కమలమ్మ, రాజయ్య పాల్గొన్నారు.